జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ ఆదివారం 4 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు













**ఇందల్వాయి:** ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలోని టోల్ ప్లాజా వద్ద భద్రతా చర్యలు, రహదారి సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటివరకు పలువురు అమాయకులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొంటున్నారు.టోల్ ప్లాజా ద్వారా భారీగా రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రయాణికుల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ హైవే సమస్యలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలోని టోల్ ప్లాజా వద్ద భద్రతా చర్యలు, రహదారి సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటివరకు పలువురు అమాయకులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొంటున్నారు.టోల్ ప్లాజా ద్వారా భారీగా రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రయాణికుల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ హైవే సమస్యలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. బ్రిడ్జి టోల్ ప్లాజా వద్ద తక్షణం భద్రత చర్యలు ప్రమాదాలను అరికట్టాలి రోడ్డు మరమ్మతులు వీధి దీపాలు హెచ్చరిక బోర్డులు రక్షణ గాడ్లు కల్పించాలి. ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలపై విచారణ జరిపి భవిష్యత్తులో ప్రాణం నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ ప్రకాష్ యాదవ్



**ఇందల్వాయి, అక్టోబర్ 03,(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ప్రకాష్ యాదవ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ?ఈ సందర్భంగా ఏసీపీ స్టేషన్ పరిసరాలను, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది సమయపాలన, బాధితుల పట్ల ప్రవర్తించే తీరు మరియు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వినోద్, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సుమలతలను ఆరా తీశారు. ప్రజలకు పోలీస్ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రాధాన్యం

## ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే అధికారుల ప్రధాన లక్ష్యమని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు, జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పౌరులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# బీడీ కార్మికుల దోపిడి అరికట్టాలి

## దేశాయి బ్రదర్స్ యాజమాన్యంపై ఫిర్యాదు

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు వినతి పత్రం అందజేత

## తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జేఏసీల ఆధ్వర్యంలో



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** బీడీ కార్మికుల పొట్టగొడుతు పదిరూపాయలు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్ యజమానియం పై చర్యలు తీసుకోవాలి. నిబంధనల మేరకుచర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు..? తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ మరియు రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి కన్వీనర్ అన్వేష్ రెడీ,వి ప్రభాకర్ లు మాట్లాడుతు..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ పరిశ్రమగా పేరుంది.

# పిఆర్జీటీపీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** పిఆర్జీటీపీ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాల పై విస్తృతంగా చర్చించిన అనంతరం 30 మంది సభ్యులతో పీఆర్జీటీపీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీని ఏర్పాటైనట్లు నూతన కమిటీకి అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పాపయ్య ,ఉపాధ్యక్షులు బి. హనుమన్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శి నర్సయ్య ఎన్నికైనట్లుఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తామని వివిధ గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.అనంతరంపిఆర్జీటీపీ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ఇతర సమస్యల పరిష్కారానికి పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్జీటీపీ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, డాక్టర్ నిర్మలానందం, గంగాధర్, ఉప్పు అశోక్, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు గంగారెడ్డి,వీరమల్లు భరత్, నర్సాగౌడ్ విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రాధాన్యం

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే అధికారుల ప్రధాన లక్ష్యమని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు, జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పౌరులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాను శుద్ధీకరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందే యువతలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తయినట్లు అధికారులు వివరించారు. పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ప్రభాకర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల దోపిడి అరికట్టాలి

దేశాయి బ్రదర్స్ యాజమాన్యంపై ఫిర్యాదు
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం
వివేక్ కు వినతి పత్రం అందజేత
తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్
యూనియన్ జేఏసీల ఆధ్వర్యంలో





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** బీడీ కార్మికుల పొట్టగొడుతు పదిరూపాయలు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్ యజమానియం పై చర్యలు తీసుకోవాలి. నిబంధనల మేరకుచర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు..?

**జిల్లా లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ మరియు రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి కన్వీనర్ అన్వేష్ రెడ్డి,వి ప్రభాకర్ లు మాట్లాడుతు..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ పరిశ్రమగా పేరుంది. ఈ పరిశ్రమలో ప్రధానంగా మహిళా బీడీ కార్మికుల ఎక్కువగా పని చేస్తూ ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి, కరీంనగర్,మెదక్, నిర్మల్, అదిలాబాద్, మహబూబ్ నగర్, లలో ప్రధానంగా ఈ పరిశ్రమ ఉంది. లక్షల్లో బీడీల రోలింగ్ చేస్తూ జీవిస్తున్న కార్మికులు ఉండగా, ఇట్టి కార్మికుల పై వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు. సుమారుగా ఈ పరిశ్రమ 7 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఇలాంటి బీడీ పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయి. యజమానియాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి దర్శిస్తూ నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. హార్దికంగా అనేక రకాలుగా కార్మికుల ముక్కు పిండి మరియు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ముఖ్యంగా దేశాయి బ్రదర్స్ యజమాన్యం కార్మికుల తో వెట్టి చాకిరి చేపిస్తూనే జలగల్లాగా వారి నుండి వేయ్యి బీడీలకు 10/- చొప్పున అదనంగా తీసుకుంటూ శ్రమతోపిడిని చేస్తున్నారు. అలాగే తినుబండరాలు అనేకంగా బీడీ కార్మికులు వంటగదు లలో వారిని శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. ఇట్లా వేల కోట్ల వ్యాపారాన్ని మహిళా బీడీ కార్మికుల నుండి చేస్తూ విరదినం కార్మికులను వేధిస్తున్నారు. ఇప్పటికే పని దినాలు తగ్గి సరిగా పరిశ్రమ నడవక అన్నము రామచంద్ర అంటున్న బీడీ కార్మికులకు ఇది మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఉంది. దేశాయి యజమానియం దోపిడీ చేస్తున్న విషయాన్ని పలుదపాలుగా ఆందోళనలు నిరసనలు తెలియజేసిన యజమాని నిర్లక్ష్యంగా వాయిస్తున్న మొండి వైఖరితో ఉంది. తప్ప నివారణ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

**యాజమాన్యంకె లేబర్ అధికారుల వత్తాసూ..?**

కార్మికుల పక్షాన వారి సంక్షేమం కోసం పనిచేసిన జిల్లా కార్మిక శాఖ అధికారులు (లేబర్ అధికారులు )వారి పక్షాన మాట్లాడుతున్నారు. ఎన్నిసార్లు దేశాఈ యజమానియా పై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి సమావేశంను ఏదో మొక్కుబడి గా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. దేశాయి బ్రదర్స్ యాజమాన్యం లేబర్ అధికారులకు దేశయి బ్రదర్స్ యాజమాన్యం తో మీలాకత్ అయినా లేబర్ అధికారులపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలనీ వారు విజ్ఞప్తి చేశారు.

**బీడీకార్మికులకు సంగిభవం..!**

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ మాట్లాడుతు తాను బీడీ కార్మికులకు మద్దత్తుగా ఉంటానని దేసాయి బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్నా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంకు పూర్తి మద్దత్తును ప్రకటించారు. కార్యక్రమం లో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం ముత్తేన్న, ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, ఉపాధ్యక్షులు వి. సత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నకు ఎంబీబీఎస్ సీటు, తమ్ముడికి కేంద్రంలో ఉద్యోగం

సన్మానించిన సర్పంచ్ అభినందించిన గ్రామస్తులు



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండాకు చెందిన సభావత్ రమేష్ పెద్ద కుమారుడికి ఎంబీబీఎస్ సీటు రావడం, చిన్న కుమారుడికి సెంట్రల్ అగ్రికల్చర్ శాఖలో ఉద్యోగం సాధించారు. దింతో శనివారం స్థానిక సర్పంచ్ రతన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇద్దరు యువకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రతన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థి అయిన సభావత్ విష్ణు నిజామాబాద్ జిల్లా మేఘన డెంటల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. మరెన్నో ఉన్నత చదువులు చదివి వైద్యుడిగా రాణించి సమాజానికి సేవలందించాలని, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సెంట్రల్ అగ్రికల్చర్ శాఖలో ఉద్యోగం సాధించిన సభావత్ వసంత్ చదువు పట్ల చూపిన శ్రద్ధ, అంకితభావం, కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణమని కొనియాడారు. విద్యారంగంలో, ఉద్యోగ రంగంలో రాణించిన వీరిని గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జీపీవో, ఉప సర్పంచ్ శ్రీరాములు, వార్డు మెంబర్లు నరేష్, రవి, తండా వాసులు కిషన్, దేవీసింగ్, మహిపాల్, రమేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్గుల్‌లో ఘనంగా అవతార్ మెహర్ బాబా సెంటర్ 34వ వార్షికోత్సవ వేడుకలు

ప్రేమ, సత్య సందేశాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని అవతార్ మెహర్ బాబా సెంటర్ 34వ వార్షికోత్సవ వేడుకలను అక్టోబర్ 4న భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మెహర్ బాబా బోధించిన ప్రేమ, సత్యం, సేవ, ఆధ్యాత్మికత వంటి సందేశాలను ప్రజలకు చేరవేసేలా రోజంతా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వార్షికోత్సవ వేడుకలు ఉదయం 7 గంటలకు పుష్పమాల అలంకరణ, ప్రార్థన, హారతి కార్యక్రమాలతో ప్రారంభమవుతాయి. ఉదయం 7.15 గంటలకు ధుని కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం 7.30 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. 7.45 గంటలకు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 8.30 గంటలకు మెహర్ బాబా పల్లకి సేవ నిర్వహించనున్నారు. అనంతరం 10.15 గంటలకు వేదికపై స్వాగత ఉపన్యాసం ఉంటుంది. 10.20 గంటలకు గర్గుల్ సెంటర్‌కు చెందిన భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 10.30 గంటల నుంచి వివిధ మెహర్ బాబా కేంద్రాలకు చెందిన ప్రేమికులు భజనలు, ఆధ్యాత్మిక గీతాలు ఆలపించడంతో పాటు ప్రేమ, సత్యం, ఆధ్యాత్మిక జీవన విధానం వంటి అంశాలపై సందేశాలను అందించనున్నారు. ఈ సందర్భంగా మెహర్ బాబా బోధనలు, మానవత్వం, ప్రేమ, సత్యం, సేవా భావం వంటి విలువలను గుర్తుచేసుకుంటూ భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వివిధ ప్రాంతాల నుంచి మెహర్ బాబా ప్రేమికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మధ్యాహ్నం 1.15 గంటలకు కార్యక్రమానికి సంబంధించిన ప్రకటనలు, అనంతరం 1.30 గంటలకు హారతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రేమ విందు, మహాప్రసాదం కార్యక్రమంతో వార్షికోత్సవ వేడుకలు ముగియనున్నాయి. భక్తులు, మెహర్ బాబా అభిమానులు, ఆధ్యాత్మిక సాధకులు ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం





పశు వైద్యాధికారి టి. రామచందర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** గొల్లపల్లి గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డాక్టర్ టి.రామ్ చందర్ మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులు, వాటి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రస్తుతం ఎల్ నినో వర్షాభావ ప్రభావంతో పశువులకు గడ్డి కొరత ఏర్పడే అవకాశం ఉంది కావున పాడి రైతులు పచ్చగడ్డి పెంచుకోవాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28 పశు వులకు చూడి పరీక్షలు, 8 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 10 దూడలకి నట్టల నివారణ మందులు వేయడం జరిగినది. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, వార్డు సభ్యులు, విఎల్ వో శ్రీనివాస్, జెవివో రాజ్ వీరయ్య , సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 3.** పోల్కంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని తండా ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, హాజరు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సర్పంచ్ దివిటి రమేష్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నాణ్యమైన భోజనం, గుడ్డు సక్రమంగా పెట్టాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, విట్టల్, వార్డు మెంబర్స్ నరేష్ గౌడ్, సాయిలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తండాలో గ్రామసభ



**లింగంపేట్, ప్రజా జ్యోతి అక్టోబర్ 3.** లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండాలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచ్ దేగవత్ కల్లి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, రైతుల పొలాలకు అవసరమైన ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టాలని గ్రామస్థులకు గ్రామపంచాయతీ కార్యదర్శి మమత వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# అక్రమ గంజాయి కేసులో ముగ్గురిపై పీడీ యాక్ట్

రూ.1.93 కోట్ల అక్రమ రవాణా గంజాయి

ముగ్గురిపై పీడీ యాక్ట్ అమలు

పనసపండ్ల మాటున 387.128 కిలోల గంజాయి

తరలించిన కేసులో కీలక చర్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** ఈ యొక్క గంజాయి యేసు గతంలో నలుగురు పై పీడి యాక్ట్ నమోదు చేయగా తాజాగా మరో ముగ్గురిపై నిర్బంధ ఉత్తర్వులు ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురిపై పిడి యాక్ట్ కింద కఠిన చర్యలు అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠాపై

**కామారెడ్డి పోలీసుల ఉక్కుపాదం...!**

యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులను ఉపేక్షించేది లేదు జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర వెల్లడి.కామారెడ్డి జిల్లా పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా, రూ.1.93 కోట్ల విలువైన 387.128 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో మరో ముగ్గురు నిందితులపై పిడి యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురు నిందితులపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు.

**కేసు వివరాల్లోకి వెళ్తే...!**

20.06.2026న ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు దేవునిపల్లి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జాతీయ రహదారి-44 పై విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.

ఈ క్రమంలో క్యాసంపల్లి గ్రామ శివారులోని రాయల్ ధాబా సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వాహనం పైభాగంలో పనసపండ్లను ఉంచి వాటి కింద సంచుల్లో ఎవరికి అనుమానం రాకుండా భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.వాహనంలో నుంచి మొత్తం 387.128 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1,93,56,400/-గా ఉంది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగిస్తూ గంజాయి సరఫరా గొలుసు, అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలు మరియు నిందితుల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.తాజాగా పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయబడిన నిందితుల వివరాలు 1)షేక్ కరీముల్లా/షేక్ కరీం, తండ్రి షేక్ ఖాదర్(41) తిర్మన్‌పల్లి గ్రామం, ఇందల్వాయి మండలం, నిజామాబాద్ జిల్లా,2)గైని సుభాష్, తండ్రి సైలూ, (35) తిర్మన్‌పల్లి గ్రామం, ఇందల్వాయి మండలం, నిజామాబాద్ జిల్లా,3)షేక్ రహీమ్, తండ్రి మెరాముద్దీన్,(59) తిర్మన్‌పల్లి గ్రామం, ఇందల్వాయి మండలం, నిజామాబాద్ జిల్లా, ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులపై పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ కాగా, తాజాగా మరో ముగ్గురిపై కూడా పీడీ యాక్ట్ అమలు చేయడంతో ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం ఏడుగురు నిందితులపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా మరియు నిల్వలకు పాల్పడుతూ ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేర కార్యకలాపాలను అరికట్టేందుకు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా, వాహనాల తనిఖీలు, నాకాబందీలు మరియు ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతున్నాయి.

**జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ...!**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు సమాజానికి హానికరం. కామారెడ్డి జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా మరియు కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే నలుగురిపై పిడి యాక్ట్ అమలు చేయగా, తాజాగా మరో ముగ్గురిపై కూడా పిడి యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశాం. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నాం.డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంత పెద్ద ముఠాగా ఏర్పడి, ఎంత పక్కా ప్రణాళికతో వ్యవహరించినా కామారెడ్డి పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, పోలీస్ అధికారులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# నూతన ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ.



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 3.** పోల్కంపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో దేవ్ సోత్ బదు నాయక్ కుటుంబానికి మంజూరైన నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ దివిటి రమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ, ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని వారు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



డీఎస్పీ శ్రీనివాస్ రావు

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -3:(ప్రజా జ్యోతి )**సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం మండలంలోని సబ్దల్ పూర్ గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, గ్రామ సర్పంచ్ బయ్యని స్వప్న , గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





11 రోజుల పాటు ఉత్సవాలు.. ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ

**గాంధారి, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో నిర్వహించనున్న శ్రీ దుర్గాదేవి 5వ వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను శనివారం రోజు ఘనంగా ఆవిష్కరించారు. దుర్గాదేవి ఆలయంలో మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ భాస్కర్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రమేశ్, దుర్గానగర్ కాలనీ వాసులు, దుర్గా యూత్ సభ్యులు, పలువురు నాయకులు, జంగం నాగభూషణం అప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ జోషి సంతోష్ పురోహితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. 11 రోజుల పాటు అమ్మవారిని ప్రతిరోజూ ఒక్కో అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజు రాజరాజేశ్వరి అవతారంలో అమ్మవారి అలంకరణ ఉంటుందని పేర్కొన్నారు.ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ మధ్యాహ్నం నిత్య అన్నప్రసాద వితరణతో పాటు దాండియా, కోలాటం, భగవద్గీత భక్తి ప్రవచనాలు, అల్పాహార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజు రాత్రి ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారి లడ్డూను వేలం వేయనున్నట్లు వెల్లడించారు. 11వ రోజు కలశ ఉద్వాసన, శోభాయాత్ర అనంతరం అమ్మవారి నిమజ్జనం నిర్వహించనున్నట్లు తెలిపారు.దుర్గాదేవి వార్షికోత్సవ వేడుకలకు గాంధారి మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దుర్గానగర్ కాలనీ వాసులు, దుర్గా యూత్ సభ్యులు కోరారు.

# రాష్ట్ర కబడ్డీకి గుడివెనుక తండా క్రీడాకారులు



ముగ్గురి ప్రతిభకు దక్కిన గుర్తింపు.. కామారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం

**గాంధారి, అక్టోబరు 03(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని గుడివెనుక తండాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన భూక్యా అర్జున్ జూనియర్ అండర్-18 విభాగంలో, బానోత్ ఉష, నున్సవత్ అవంతిక సబ్ జూనియర్ అండర్-16 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి వేములవాడలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు కామారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. అర్జున్ గాంధారి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఉష బాన్సువాడలోని కొయ్యగుట్ట కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అవంతిక పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, యువకులు అభినందించారు.

# కామారెడ్డి అభివృద్ధికి రూ.200 కోట్ల నిధుల మంజూరుకు వినతి

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి))** కామారెడ్డి పురపాలక పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి పురపాలక పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీడీఎంఏ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన డైరెక్టర్ శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర ప్రజావసరాల కోసం ఈ నిధులు అత్యంత ఆవశ్యకమని చైర్పర్సన్ వివరించారు. నిధులను త్వరితగతిన మంజూరు చేసి కామారెడ్డి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సహకరించాలని సీడీఎంఏను



# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలోనిరాజంపేట మండల పద్మశాలి సంఘంనూతన కార్యవర్గం ఎన్నికరాజంపేట మండల పద్మశాలి సంఘం సమావేశం శుక్రవారం మండలకేంద్రంలోని మార్కండేయ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ నర్సింలు(రాజంపేట)

ప్రధాన కార్యదర్శిగా మంగళ్లపల్లి నరేష్ (ఆర్గోశీడ), కోశాధికారిగా వల్లకాటి అశోక్ (శివాయి పల్లి), ఉపాధ్యక్షులుగా వల్లకాటి ఉమామహితి (పొందుర్తి), చిటుకుల పోషాది (కొండాపూర్), కార్యదర్శిగా ఇప్పకాయల నారాయణ (రాజంపేట) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ నర్సింలు మాట్లాడుతూ...! సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

# బి.ఎడ్ అధ్యాపకులకు గురు వందనం పురస్కారాలు2026

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో గురు వందనం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తల పురస్కారాలు2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఎడ్ ఉపాధ్యాయ విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 31 మంది అధ్యాపకులను ఈ సందర్భంగా సన్మానించారు. కామారెడ్డికి చెందిన డాక్టర్ వేద ప్రకాష్, యస్.వి.టీచర్ ప్లస్ ఈ లెర్నింగ్ అకాడమి ఫౌండర్, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ ఆఫ్ ఎడ్యుకేషన్ పేస్ ఇండియా, తెలంగాణ, తెలంగాణ బి.ఎడ్ లెక్చరర్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రైవేట్ బి.ఎడ్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మరియు నిర్వాహక కమిటీల సహకారంతో గురు వందనం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తల పురస్కారాలు2026 కార్యక్రమాన్ని హైదరాబాద్లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 31 మంది అధ్యాపకులను సన్మానించారు. బి.ఎడ్ ఉపాధ్యాయ విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యా ప్రమాణాల అభివృద్ధికి, భవిష్యత్ ఉపాధ్యాయుల రూపకల్పనకు, ఉపాధ్యాయ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తలను గుర్తించి, సత్కరించి, వారి సేవలను గౌరవించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు డాక్టర్ పిల్ల మారి వేదప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా చాణక్య యూనివర్సిటీ, బెంగళూరుకు చెందిన చైర్ ప్రొఫెసర్, న్యూఢిల్లీ నోయిడాకు హానరరీ ప్రొఫెసర్, , భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ సభ్యులు అయిన ప్రొఫెసర్ వి.సుధాకర్; , న్యూఢిల్లీ అసోసియేట్ ప్రొఫెసర్, – డిప్యూటీ డైరెక్టర్, సభ్యులు అయిన డా. పి. శంకర్ తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్; ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుండి డాక్టర్ లలిత, డాక్టర్ సునీత వంటి ప్రముఖ విద్యావేత్తలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ విద్య రంగంలో అంకితభావం, విద్యా నాయకత్వం, నూతన ఆవిష్కరణలు, వృత్తిపరమైన నైపుణ్యం, విశిష్ట సేవలను గుర్తించి గురు వందనం కార్యక్రమాన్ని



నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ వేద ప్రకాష్ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని బి.ఎడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ విద్యావేత్తలు, బి.ఎడ్ లెక్చరర్లు, విద్యావేత్తలు, విద్యా పరిపాలకులు, ఉపాధ్యాయ విద్యా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ స్థలం వివాదంపై విచారణ



డిఎల్ పిఓ శ్రీనివాస్
ఎంపీ ఓ త్రీవిద్
గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 03(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మేజర్ గ్రామపంచాయతీ పాత భవనం వద్ద గల బిఎస్ఎన్ఎల్ సంస్థకు 400 గజాల ఖాళీ స్థలం వివాదంపై కలెక్టరేట్ ప్రజావాణిలో గ్రామ యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం విచారణ నిమిత్తం గ్రామపంచాయతీ మరియు పాత గ్రామపంచాయతీ వద్దకువెళ్లి విచారణ చేయడం జరిగింది అని తెలిపారు.మరియు ఇట్టి విషయంలో గ్రామ అభివృద్ధికి పాటుపడాలి కానీ గ్రామ కంటానికి చెందిన స్థలం అమ్మడానికి వీలులేదు ఇది జిల్లా కలెక్టర్ అదేవిధంగా డి ఎల్ పి ఓ దృష్టికి, ఫిర్యాదు మేరకు రామారెడ్డి గ్రామ గ్రామపంచాయతీ పరిధిలో విచారణ నిమిత్తం వాయిదా పడగా తదుపరి విచారణ త్వరలో విచారిస్తామని ఏదైనా వివాదం చోటు చేసుకుంటే శాఖపారమైన చర్యలు తీసుకుంటారు. అని విచారణ అధికారులు తెలపడం జరిగింది. ఈ విషయంపై గ్రామస్తులు సహకరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, డి ఎల్ పి ఓ శ్రీనివాసరావు, ఎంపీఓ త్రీవిద్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మా గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు, అంబాయ్ ప్రసాద్, ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# యోగా ఆసనాల ఎంపికలకు రంగం సిద్ధం

ఉమ్మడి జిల్లాల యోగా ఆసనాల ఎంపికలకు రంగం సిద్ధం
ఆదివారం కామారెడ్డి యోగ భవన్‌లో అండర్–17 బాలబాలికల ఎంపికలు
ప్రతి పాఠశాల నుంచి ఆరుగురికి మాత్రమే అవకాశం..
బోనఫైడ్, ఆధార్ తప్పనిసరి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో అండర్–17 బాలబాలికలకు నిర్వహించనున్న యోగా ఆసనాల ఎంపికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం అక్టోబర్ 4న కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న యోగ భవన్‌లో ఈ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు క్రీడాకారుల రిపోర్టింగ్ ఉండగా, నిర్ణీత సమయానికి విద్యార్థులు తమ పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరు కావాలని సూచించారు.

**అండర్–17 క్రీడాకారులకు అవకాశం**

యోగా ఆసనాల ఎంపికలు అండర్–17 బాలురు, బాలికలకు నిర్వహించనున్నారు. 2010 జనవరి 1న లేదా ఆ తర్వాత జన్మించిన విద్యార్థులు ఈ ఎంపికలకు అర్హులుగా పేర్కొన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనాల్సి ఉంటుంది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని పాఠశాలల నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.

**ఒక్కో పాఠశాల నుంచి ఆరుగురికే అవకాశం**

ప్రతి పాఠశాల నుంచి గరిష్ఠంగా ఆరుగురు క్రీడాకారులను మాత్రమే ఎంపికలకు పంపించాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఇందులో ఆర్టిస్టిక్ విభాగంలో ఒకరు, ట్రెడిషనల్ విభాగంలో ఒకరు, ఆర్టిస్టిక్ పెయిర్‌లో ఇద్దరు, రిథమిక్ పెయిర్‌లో ఇద్దరు చొప్పున మొత్తం ఆరుగురికి అవకాశం ఉంటుంది. పాఠశాలలు నిబంధనలకు అనుగుణంగా క్రీడాకారులను ఎంపిక చేసి పంపించాలని సూచించారు.

**ధ్రువపత్రాలు తప్పనిసరి**

ఎంపికలకు హాజరయ్యే ప్రతి క్రీడాకారుడు బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని ఎస్‌జీఎఫ్ అధికారులు తెలిపారు. అదేవిధంగా వయస్సు, గుర్తింపు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ కూడా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు లేకుండా వచ్చే క్రీడాకారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే అన్ని పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**క్రీడా దుస్తులతో హాజరు కావాలి**

యోగా ఎంపికలకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా సరైన స్పోర్ట్స్ అటైర్‌తో హాజరు కావాలని నిర్వాహకులు తెలిపారు. ఎంపికల సమయంలో క్రీడాకారుల ప్రతిభ, నైపుణ్యాన్ని పరిశీలించనున్నందున క్రీడా నిబంధనలకు అనుగుణంగా దుస్తులు ధరించి రావాలని సూచించారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులకు నిర్వాహకుల ఆధ్వర్యంలో రిఫ్రెష్‌మెంట్స్ కూడా అందించనున్నట్లు తెలిపారు.

**సమయానికి చేరుకోవాలని సూచన**

ఎంపికలు ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రీడాకారులు ముందుగానే యోగ భవన్‌కు చేరుకుని రిపోర్ట్ చేయాలని ఎస్ జి ఎఫ్ నిర్వాహకులు సూచించారు. పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు తమ పాఠశాల నుంచి పాల్గొనే విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకాలు అందించి ఎంపికలకు తీసుకురావాలని కోరారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో యోగా క్రీడలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఈ ఎంపికలు మంచి అవకాశంగా నిలవనున్నాయని నిర్వాహకులు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపికల్లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాల కోసం వై. నరసింహారెడ్డి -- 9440843760, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఈ. శ్రీధర్ -- 9440004112 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**ప్రజా జ్యోతి, అక్టోబర్ 3** పొతంగల్ విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సామాజిక సేవకుడు, సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎం ఏ హకీమ్ శనివారం పోతంగల్ లోని తన పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గ సభ్యులను శాలువలు, పూలమాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంఏ హకీమ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రజలకు తెలియజేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విలేఖరి అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం వంటి బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా పని చేస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి మండలాల విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గైని.గజానంద్, ప్రధాన కార్యదర్శిగా మోరే. జీవన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా సమీర్, కోశాధికారిగా గైనిశంకర్, ముఖ్య సలహాదారులుగా నూతంకి శ్రీనివాస్, వడ్డే నర్సింలు, కార్యవర్గ సభ్యులు సింహాద్రి, గుండ్ల రవి, భీంరావు, వినోద్ ఈ నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

# టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు










**ఇందల్వాయి:** ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలోని టోల్ ప్లాజా వద్ద భద్రతా చర్యలు, రహదారి సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటివరకు పలువురు అమాయకులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొంటున్నారు.టోల్ ప్లాజా ద్వారా భారీగా రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రయాణికుల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ హైవే సమస్యలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలోని టోల్ ప్లాజా వద్ద భద్రతా చర్యలు, రహదారి సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటివరకు పలువురు అమాయకులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొంటున్నారు.టోల్ ప్లాజా ద్వారా భారీగా రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, ప్రయాణికుల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు, టోల్ ప్లాజా యాజమాన్యం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ హైవే సమస్యలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. బ్రిడ్జి టోల్ ప్లాజా వద్ద తక్షణం భద్రత చర్యలు ప్రమాదాలను అరికట్టాలి రోడ్డు మరమ్మతులు వీధి దీపాలు హెచ్చరిక బోర్డులు రక్షణ గాడ్లు కల్పించాలి. ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలపై విచారణ జరిపి భవిష్యత్తులో ప్రాణం నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలి




# అంత్యక్రియలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.



**కోటగిరి, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన టేకుల గంగారం అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది. ఆయన అంత్యక్రియల కోసం బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం మాజీ ఎంపీటీసీ శివకాంత్ 5000, రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్, పొతంగల్ మండల నాయకులు సూధం నవీన్, స్థానిక బి.ఆర్.ఎస్ నేతలు బేగం శ్రీనివాస్, మహాదేవ్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీపీ ప్రకాష్ యాదవ్





**ఇందల్వాయి, అక్టోబర్ 03,(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ప్రకాష్ యాదవ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ?ఈ సందర్భంగా ఏసీపీ స్టేషన్ పరిసరాలను, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది సమయపాలన, బాధితుల పట్ల ప్రవర్తించే తీరు మరియు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వినోద్, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సుమలతలను ఆరా తీశారు. ప్రజలకు పోలీస్ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ?అనంతరం పోలీస్ స్టేషన్‌లోని పలు కీలక రికార్డులు, రిజిస్టర్లను ఏసీపీ నిశితంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ప్రస్తుతం నమోదులో ఉన్న కేసులు, వాటి విచారణ పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను సీఐ, ఎస్ఐల నుంచి అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన నేరాలు, దొంగతనాలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ?అలాగే శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, రాత్రి వేళల్లో గస్తీ (నైట్ పెట్రోలింగ్) ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలని, మహిళలు, పిల్లల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 7న ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనీ అఖిల పక్షం తరుపున డిమాండ్**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** ఇండియా కూటమిలో ఉన్న మిత్ర పక్షలతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం పూర్తిగా బీజేపీ పార్టీకి అనుకూలంగా ఉందని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ అఖిల పక్షం తరుపున డిమాండ్ చేశారు. ఆయనను తొలగించేంత వరకు వారం రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలతో కలిసి వివిధ రూపాలలో నిరసనలు చేస్తామని తెలిపారు.దేశ ప్రధాని మోదీ, అమిత్ షాకి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తొత్తుగా వ్యవహరిస్తునరాని, రాష్ట్రంలో ఈ సర్ ప్రోగ్రాంలో కొన్ని లక్షల మంది ఓట్లు తొలగించారని, వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు తీసుకుంటాయని ఈ సందర్భంగా తెలిపారు. స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలలో దేశంలో అనేక పార్టీలు దేశాన్ని పాలించాయని ప్రతి 10సంవత్సరాలకు ఒకసారి ఓటర్ల సవరణను చేస్తారని దాంట్లో భాగంగా బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం రెండు కలిసి బీజేపీ కి అనుకూలంగా ఉన్న ఓట్లను ఉంచి మిగతా ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ ఈ సర్ వల్లనే ఓడిపోయారని ఈ విధంగా అన్ని రాష్టాలలో అమలు చేసే ప్రయత్నం బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్నాయని మండిపడ్డారు. జాతీయ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం మంగళవారం నాడు మండల కేంద్రాలలో ధర్నా కారక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, సీపీఐ ఏం ఎల్ వనమాల కృష్ణ, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ ఏం ఎల్ నగర కార్యదర్శి సుధాకర్, సయ్యద్ ఫెరోజ్ అలీ, రఘురామ్, పిట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఈయూ అధ్యక్షులుగా సక్కి సతీష్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** ఎల్ఐసి లోని కార్మిక రంగానికి చెందిన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ సిఈయూ ) బోధన్ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులుగా సక్కి సతీష్ (సత్య నారాయణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బ్రాంచ్ కమిటీ కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా ఎం శ్రీనివాస్, కార్యదర్శిగా ఏ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి -1గా ఏం జీవన్, సంయుక్త కార్యదర్శి -2 గా గంగారామ్, కోశాధికారిగా సంతోష్, కార్యవర్గ సభ్యుడిగా శంకర్, డీసీఎం గా ఆర్ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రాష్ట్ర కబడ్డీ పోటీలకు న్యాయనిర్ణేతగా ముప్కాల్ సాయిలు



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 3** ముప్కాల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న 52వ అండర్-20 బాలుర, 36వ అండర్-16 సబ్‌జూనియర్ బాలికల అంతర్రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన బి. సాయిలు టెక్నికల్ ఆఫీషియల్‌గా ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ఆయన న్యాయనిర్ణేతగా విధులు నిర్వహించనున్నారు.ప్రస్తుతం సాయిలు క్షత్రియ పాఠశాల, సీబీసేఇ , చేపూర్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు టెక్నికల్ ఆఫీషియల్‌గా ఎంపికైన సందర్భంగా ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, గ్రామ ప్రజలు, వీడీసీ సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు సాయిలును అభినందించారు.

# దళిత జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా డీజేఎఫ్

**బోధన్ డివిజన్ దళిత జర్నలిస్ట్ ఫోరం, అధ్యక్షులు గంధం రాజేష్**



**ప్రజా జ్యోతి .బోధన్, (అక్టోబర్ 3): నిజామాబాద్ జిల్లా** బోధన్ డివిజన్ దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. డీజేఎఫ్ బోధన్ డివిజన్ గౌరవ అధ్యక్షులు అశోక్ కుంబ్లే, అధ్యక్షులు గంధం రాజేష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు అశోక్ కుంబ్లే మాట్లాడుతూ.. డీజేఎఫ్ గత కొన్ని సంవత్సరాలుగా దళిత, బహుజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ కమిటీ సభ్యులు, దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో ప్రదర్శించాలి



**ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తిగా అందుబాటులో ఉండేలా తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పాటు ప్రతి పాఠశాల నోటీస్ బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలని నిజామాబాద్ నగర అధ్యక్షుడు నసీర్, తేయు నాయకులు నితిన్ లు డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ నగరంలోని శ్రామిక నగర్ కోటగల్లి కార్యాలయంలో పీడీఎస్ యూ?ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వివిధ రకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. అయితే పాఠశాలలు ఏయే ఫీజుల పేరుతో ఎంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయనే పూర్తి వివరాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియడం లేదని పేర్కొన్నారు. ఫీజుల విషయంలో పారదర్శకత లేకపోవడం వల్ల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి విద్యా సంవత్సరానికి సంబంధించిన ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, పరీక్ష ఫీజు, ఇతర ఫీజులు, తప్పనిసరి చార్జీలు తదితర అన్ని రకాల ఫీజుల వివరాలను పాఠశాలల వారీగా తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఫీజుల వివరాలను వెబ్‌సైట్‌లో, నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచని పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల తల్లిదండ్రులపై ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం పడకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నగర సహాయ కార్యదర్శి ఆల్గోట్ సృజన్, కోశాధికారి మణితేజ, నాయకులు శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బానోత్ రఘురాం



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బానోత్ రఘురాం నియమితులయ్యారు. సెప్టెంబర్ 28,29, 30వ తేదీ ల్లో ఎఐఎస్‌ఎఫ్ 90వ రాష్ట్రస్థాయి వార్షికోత్సవాలు హన్మకొండ జరిగిన సందర్భంగా రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భానోత్ రఘురాం నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎఐఎస్‌ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ విద్య రంగ సమస్యల పైన భవిష్యత్తులో మరిన్ని పోరాటం నిర్వహిస్తామని అన్నారు.

# అడవి ప్రాంతంలో అటవీ అధికారుల గాలింపు




**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి) అక్టోబర్. 3** ఇందల్వాయి మండల కేంద్రంలోని అంసన్‌పల్లి--ధర్పల్లి అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికేస్తున్నారన్న సమాచారంతో ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్ ఆధ్వర్యంలో అటవీ అధికారులు విస్తృతంగా గాలింపు చేపట్టారు. అడవిలోని పలు ప్రాంతాల్లో సంచరిస్తూ టేకు చెట్ల నరికివేతకు సంబంధించిన ఆనవాళ్లను పరిశీలించారు.అదేవిధంగా అడవి జంతువులపై వేటగాళ్లు కన్నేసినట్లు సమాచారం అందడంతో అటవీ ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం రావడంతో కూడా అధికారులు అప్రమత్తమై ప్రాంతాన్ని పరిశీలించారు.ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించేందుకు లేదా చెట్లను అక్రమంగా నరికేందుకు ప్రయత్నించే వారెవరైనా, ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్ హెచ్చరించారు. అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఈ గాలింపు కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సురేందర్, బీట్ ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ?స్థానిక సమస్యలపై రూరల్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలన్న ప్రజలు




**నిరసన తెలిపిన ప్రజలు, ప్రతిపక్షాలు**

**ఇందల్వాయి, అక్టోబర్ 03,(ప్రజా జ్యోతి):** ఇందల్వాయి మండల పరిధిలోని లింగాపూర్ బ్రిడ్జి వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు, వరుస ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంపై స్థానిక రూరల్ ఎమ్మెల్యే తీరుపట్ల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులు సగం లోనే ఆగిపోయి, కంకర వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఎమ్మెల్యే కానీ, సంబంధిత శాఖాధికారులు కానీ ఇటువైపు దృష్టి సారించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రధాన ఆరోపణలు ముఖ్యాంశాలు:

**ప్రజాసమస్యల పట్ల అలసత్వం:**

ప్రజలు నిత్యం ప్రయాణించే ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని మొరపెట్టుకున్నా, ఎమ్మెల్యే స్థాయి అధికారులు పనులను పర్యవేక్షించడంలో విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కాంట్రాక్టర్ వైఖరి - ప్రజాప్రతినిధుల్గ మౌనం:**

కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అని అంటున్నా, స్థానిక ప్రజాప్రతినిధులు లేదా ఎమ్మెల్యే అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**నిధుల మంజూరుపై స్పష్టత కరువు:**

బిల్లుల చెల్లింపులు లేదా కాంట్రాక్టర్ల సమస్యల వల్ల పనులు ఆగిపోతే, వాటిని వెంటనే పరిష్కరించి పనులు పునఃప్రారంభమయ్యేలా చూడాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ప్రజలు ఒ ప్రతిపక్షాల డిమాండ్:**

స్థానిక రూరల్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి, అధికారులతో కలిసి లింగాపూర్ బ్రిడ్జి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. అసంపూర్తి పనులకు తక్షణమే నిధులు విడుదల చేయించి, యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్యాన్సర్ రోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్స సౌకర్యాలు

**సికింద్రాబాద్ యశోద ఆంకాలజిస్ట్,హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి) :** క్యాన్సర్ రోగులకు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన, సమగ్ర క్యాన్సర్ చికిత్సలను అందిస్తుందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని అన్నారు . శనివారం జిల్లా కేంద్రంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక పరీక్షల ద్వారా ప్రతి రోగికి సరైన చికిత్స ప్రణాళికను తయారు చేస్తామన్నారు. క్లిష్టమైన కేసులను వివిధ విభాగాల నిపుణులైన వైద్యులతో కలిసి చర్చించి, ఉత్తమ చికిత్సను నిర్ణయిస్తామన్నారు . కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యూనోథెరపీ, కార్ -టీ సెల్ థెరపీ వంటి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.రోగుల సౌకర్యం కోసం డే-కేర్ కీమోథెరపీ సేవలు అందిస్తామని, అవసరమైనప్పుడు రోబోటిక్ సర్జరీ, హిపెక్ వంటి ఆధునిక చికిత్సలు కూడా అందిస్తామన్నారు. ఆధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో ప్రతి క్యాన్సర్ రోగికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో దేవీ నవరాత్రి రజితో ఉత్సవాలు

ఘనంగా నిర్వహించాలని

**కోటగిరి, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి,** కోటగిరి మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద. ఈ సంవత్సరానికి 25 సంవత్సరాల రజతోత్సవాలలో భాగంగా తేదీ: 11/10/2026 నుండి 21/10/2026 వరకు జరగబోయే శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ విఠలేశ్వర మందిరం వద్ద పారిశు ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్తబండి ఏర్పాటు మరియు శతచండీ యాగం దృష్ట్యా జీవహింస నిరోధంపై వినతి. మన గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ విఠలేశ్వర మందిరం పరిసర ప్రాంతాల్లో రోజూ వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. అలాగే, రాబోయే 15/10/2026 నుండి 18/10/2026 వరకు శ్రీ శతచండీ యాగం అత్యంత నిష్ఠతో, పవిత్రంగా జరగనుంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు మరియు ఉత్సవ కమిటీ తరఫున మీకు క్రింది విషయాలపై విన్నవించుకుంటున్నాము:లి పారిశుధ్యం ఏ చెత్తబండి ఏర్పాటు: మందిరం మరియు దాని పరిసర ప్రాంతాలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్రమం తప్పకుండా చెత్తను తరలించడానికి ప్రత్యేక చెత్తబండిని అందుబాటులో ఉంచాలని, నిరంతరం



పారిశుధ్య పనులు నిర్వహించాలని కోరుతున్నాము. తాగునీటి సౌకర్యం (వాటర్ ట్యాంకర్): ఆలయ పరిసరాల్లోకి విచ్చేసే వేలాది మంది భక్తుల దాహార్తిని తీర్చడానికి నిరంతరం మంచినీటి సదుపాయంతో కూడిన వాటర్ ట్యాంకర్‌ను అందుబాటులో ఉంచగలరని మనవి. వీధి దీపాలు (లైటింగ్): ఆలయ పరిసరాలు మరియు ఆలయానికి వచ్చే ప్రధాన రహదారులలో రాత్రి వేళల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీధి దీపాలు సరిగ్గా వెలిగేలా తగిన చర్యలు తీసుకోగలరు. జీవహింస నిరోధక తీర్మానం: పవిత్రమైన 15/10/2026 నుండి 18/10/2026 వరకు శతచండీ యాగం జరుగుతున్నందున, గ్రామ ఆధ్యాత్మిక శ్రేయస్సును కాపాడేందుకు ఆ రోజుల్లో గ్రామంలో ఎలాంటి మేకలు, పశువులు, కోళ్ళు కోయకుండా (మాంసం విక్రయాలు జరగకుండా) అధికారికంగా పంచాయతీ తీర్మానం చేసి, దండోరా/ప్రచారం ద్వారా ప్రజలకు తెలియజేయగలరని మనవి. కావున, పై అంశాలను పరిశీలించి ఉత్సవాలు ప్రశాంతంగా, పవిత్రమైన ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగేలా అవసరమైన చర్యలు వెంటనే చేపడతారని ఆశిస్తున్నాము. అలాగే, ఈ 25 సంవత్సరాల రజతోత్సవ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మీరు కూడా ముందుండి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శనివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది

# ఖైరతాబాద్ బరిలో కవిత పార్టీ

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ వైపు అడుగులు వేసి ఎంపీగా పోటీ చేయడంతో ముంచుకొచ్చిన ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి, తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కల్వకుంట్ల కవిత.. ఈ ఉపఎన్నిక బరిలో తమ పార్టీ అభ్యర్థిని దించుతామని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎదుర్కొంటున్న తొలి ఎన్నిక కావడంతో, ఖైరతాబాద్ పోరు తెలంగాణ రక్షణ సేనకు తమ ఉనికిని, క్షేత్రస్థాయి ప్రాభవాన్ని చాటుకునే ప్రతిష్టాత్మక పరీక్షగా మారనుంది. ఈ ఎన్నికల్లో కవిత నేతృత్వంలోని పార్టీకి ప్రధాన లక్ష్యం తక్షణమే సీటును కైవసం చేసుకోవడం కాకపోవచ్చు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల త్రిముఖ పోటీ మధ్య తమకంటూ ఒక ప్రత్యేకమైన ఓటు బ్యాంకు, సిద్ధాంతపరమైన స్థానం ఉందని నిరూపించుకోవడమే ఆమె అసలైన పొలిటికల్ ఎజెండాగా కనిపిస్తోంది. బిఆర్ఎస్ నుంచి సస్పెన్షన్, జైలు జీవితం తర్వాత "సామాజిక తెలంగాణ" నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వచ్చిన కవితకు.. హైదరాబాద్ నడిబొడ్డున జరిగే ఈ బైపోల్ ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తూ ఓట్లను రాబట్టగలిగితే, రాబోయే స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలకు టీఆర్ఎస్‌ను ఒక ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టే అవకాశం దక్కుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గ భౌగోళిక, సామాజిక సమీకరణాలు పరిశీలిస్తే ఇక్కడ పోటీ అత్యంత విలక్షణంగా ఉంటుంది. బస్తీల్లో ఉండే శ్రామిక వర్గాలు, కాలనీల్లోని మధ్యతరగతి ప్రజలు, హైటెక్ ఉద్యోగులు, ఐటీ ఆధారిత వ్యాపారవేత్తలు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివసిస్తున్నారు. స్థానికంగా మంచి పట్టుండి, ప్రజాదరణ పొందిన బలమైన అభ్యర్థిని బరిలోకి దించగలిగితే తెలంగాణ రక్షణ సేన ప్రధాన పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే కింగ్ మేకర్ గా మారే ప్రభావం చూపుతుంది. ఈ ఉపఎన్నికలో కవితకు అతిపెద్ద ప్లస్ పాయింట్ మహిళా ఓటర్లు. గతంలో తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడం, మహిళా సాధికారత అంశాలపై పోరాడటం వల్ల తెలంగాణ




సెంటిమెంట్‌తో పాటు మహిళల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఖైరతాబాద్ వంటి అర్బన్ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల శాతం అధికంగా ఉండటం వల్ల.. ధరల పెరుగుదల, ఉచిత బస్సు ప్రయాణాల అమలు తీరు, మహిళా భద్రత, స్థానిక సమస్యలపై ఆమె చేసే ప్రచారం మహిళల ఓట్లను ఆకర్షించే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల సాంప్రదాయ మహిళా ఓటు బ్యాంకుకు గండికొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దానం నాగేందర్ పార్టీ మార్పు , రాజ్యాంగబద్ధమైన పదవుల దుర్వినియోగంపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరొక పార్టీకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే అని ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలను ఒకేసారి ఎండగట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. రాజధాని నగరంలోని విద్యావంతులు, తటస్థ ఓటర్లు ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రాధాన్యమిస్తే.. ఈ రాజకీయం కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికీ తలనొప్పిగా మారనుంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితాల సరళిని తలకిందులు చేసే శక్తి తెలంగాణ రక్షణ సేనకు ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గెలుపు ఓటముల కంటే కూడా, తాము సాధించే ఓట్ల శాతమే భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో కవిత ఎంతవరకు ప్రభావం చూపగలరనే దానికి ప్రామాణికంగా నిలుస్తుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సైతం కవిత అభ్యర్థిత్వం , వ్యూహాలను తేలిగ్గా తీసుకోలేక, తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కొత్త సమీకరణాలను తెరపైకి తెచ్చే పరిస్థితి ఏర్పడింది. ==

# ఫాం హౌస్ సర్వేపై ఉత్కంఠ

**హైదరాబాద్ :** కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ భూముల అంశం కేంద్రబిందువుగా మారింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెలికట్ట గ్రామాల పరిధిలో కేసీఆర్ ఫాంహౌస్‌ను ఆనుకుని ఉన్న భూముల సర్వే ప్రక్రియ పూర్తికావడం చర్చనీయాంశమైంది. రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సమగ్ర సర్వే నివేదిక సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతికి చేరింది. దీంతో.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కేసీఆర్ ఫాంహౌస్ లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయని.. వాటిపై 30 రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆదేశించారు. మర్కూక్ మండల పరిధిలోని భూముల లెక్కలు తేల్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఎర్రవల్లి సర్వే నంబర్ 325 పరిధిలోని సుమారు 388 ఎకరాలు, వెలికట్ట సర్వే నంబర్ 271 భూములపై అధికారులు సర్వే నిర్వహించారు. శాటిలైట్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వే వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి హద్దులను నిర్ధారించారు. ఈ సర్వేలో భాగంగా ఎర్రవల్లిలో 244 మందికి, వెలికట్టలో 118 మందికి పైగా నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే రాజకీయంగానే కాకుండా



స్థానికంగానూ అనేక మలుపులు తిరుగుతోంది. ముఖ్యంగా శివారు వెంకటాపూర్ గ్రామస్థులు అధికారుల ముందుకొచ్చారు. తమ గ్రామానికి చెందిన సుమారు 180 ఎకరాల భూములు ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో కలిసిపోయాయని, పాత రికార్డుల ఆధారంగా న్యాయం చేయాలని వారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మరోవైపు, దశాబ్దాలుగా ఆ భూములను సాగు చేసుకుంటున్న చిన్న సన్నకారు రైతులు తమ పట్టా పాస్‌బుక్కులు చూపించినప్పటికీ, ప్రభుత్వ తాజా నిర్ణయాలు తమను ఏ విధంగా ప్రభావితం చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. పదేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్ ఫాంహౌస్ చుట్టూ ఉన్న భూముల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఒకవేళ ఈ సర్వే నివేదికలో భూ ఆక్రమణలు జరిగినట్లు లేదా నిబంధనలకు విరుద్ధంగా భూ బదలాయింపులు జరిగినట్లు తేలితే, అది కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ దీనిని రాజకీయ అస్త్రంగా మలుచుకుంటుంది. అయితే రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ సర్వే చేపట్టారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నాయి. కలెక్టర్ అందజేయనున్న ఈ తుది నివేదికను ప్రభుత్వం పరిశీలించి ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందనేది ఆసక్తి రేపుతోంది. కేసీఆర్ కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మరో మలుపు తిరిగే అవకాశముంది.

## బోధన్ మారుతి మందిరం చైర్మన్ గుండేటి శంకర్ ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ కీ స్వర్ణకార సంఘం వారు శాలువా తో సన్మానం...







**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్. 3.** బోధన్ పట్టణంలోని పెద్ద మారుతి మందిర ఆలయ ప్రాంగణంలో మారుతి మందిరం చైర్మన్ గా గుండేటి శంకర్ రెండవసారి చైర్మన్గా ఎన్నికైనందున స్వర్ణకార సంఘం వారు శాలువాతో సన్మానించరు. మారుతి మందిరం చైర్మన్ గుండేటి శంకర్ గారిని ఆయనతోపాటు ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్ మహారాజ్ గారికి స్వర్ణకార సంఘం వారు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమం లో స్వర్ణకార సంఘం అధ్యక్షులు బొప్పాపురం హనుమాన్లు చారి మరియు ప్రధాన కార్యదర్శి త్రివేణి నాగరాజ్ చారి కోశాధికారి మల్లేశ్వరం నారాయణ చారి ఉపాధ్యక్షులు కొలనుపాక శ్రీనివాసచారి సున్నపు వారు కిషోర్ చారి కే బాలాజి చారి బి రమేష్ చారి కే సత్యనారాయణ చారి తదితర స్వర్ణకార సంఘం సభ్యులు

## బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఒకటో వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ రావు మూర్తి స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ..





**ప్రజా జ్యోతి బోధన్. అక్టోబర్. 3.** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఒకటో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి గారి చేతుల మీదుగా వార్డు ప్రజలకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది దాదాపు 100. పంది లబ్ధిదారులకు ఈరోజు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో. వీఆర్వో సాయిలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల రామకృష్ణ అభిలాష్ మాజీ సర్పంచ్ బంటు సాయిలు రేషన్ డీలర్ దాసయ్య మరియు ఒకటో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అమెరికాలో విషాదం..

## అనారోగ్యంతో నల్గొండ యువతి మృతి

**మిర్యాలగూడ :** ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగు యువతి తీవ్ర అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. క్యాన్సర్ మహమ్మారితో పోరాడి కన్నుమూసింది. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బాధితురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పీఏసీఎస్ సల్కునూరు మాజీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల లక్ష్మిరెడ్డి, పద్మ దంపతుల చిన్న కుమార్తె మాన్విత్తా రెడ్డి (26) హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లింది. స్నేహితులతో కలిసి ఉంటూ ఎంఎస్ పూర్తి చేసింది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురైంది. సెప్టెంబర్ 4న అకస్మాత్తుగా తీవ్ర గొంతు నొప్పితో అనారోగ్యానికి గురికావడంతో స్నేహితులు ఆమెను బాల్టిమోర్‌లోని దవాఖానలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు నాలుగో దశ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించారు. సెప్టెంబర్ 13న చికిత్స కోసం దవాఖానలో ఇన్ పేషెంట్‌గా చేర్చుకున్నారు. అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అక్టోబర్ 1న మాన్విత్తారెడ్డి మృతిచెందింది.

## ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి తల్లి ఆత్మహత్య

**వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో విషాద ఘటన**

**వికారబాద్** మాటుగూడలో కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం భర్త రాజుతో గొడవ పడి కూతురు జనశ్రీ (8), కుమారుడు సాకేత్ (4)లను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయి సోమనుర్తి శివారులోని వ్యవసాయ బావిలో దూకి శవమై భార్య మమత (30) కనిపించింది. ఇద్దరి మృతదేహాలను బయటకు తీయగా, సాకేత్ కోసం పోలీసులు గాలిస్తుననారు.

## శ్రీసిటీలో ఘోర ప్రమాదం.. నలుగురు మృతి

తిరుపతి : తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో శనివారం భారీ పేలుడు సంభవించింది. టిల్ హెల్త్కేర్ పరిశ్రమలో బాయిలర్ ఒక్కసారిగా పేలడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. పరిశ్రమలోని నిర్మాణాలు, ఇనుప సామగ్రి, పైపులు, ఇతర పరికరాలు దెబ్బతిన్నాయి. ఘటనాస్థలంలో భారీగా శిథిలాలు చెల్లాచెదురుగా పడ్డాయి. శిథిలాల కింద పలువురు కార్మికులు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మృతిచెందిన వారు, గాయపడిన వారి వివరాలు, వారి స్వస్థలాలు, క్షతగాత్రుల పరిస్థితిపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. అలాగే

## బిజినెస్

### మారుతి కార్లపై పండుగ బొనాంజా..
### రూ 1.36 లక్షల వరకు డిస్కౌంట్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ పండుగ బొనాంజాను ప్రకటించింది. అక్టోబర్ నెలలో నెక్సా షోరూంలో లభించే అన్ని రకాల మాడళ్లపై రూ. 1.36 లక్షల వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నది. వీటలో నగదు రూపంలో, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద, లాయల్టీ కింద కలుపుకుని మొత్తంగా లక్ష రూపాయలకు పైగా రాయితీని ఇస్తున్నది. వీటిలో గ్రాండ్ విటారాపై అత్యధికంగా రూ. 1.36 లక్షల వరకు అందిస్తున్న సంస్థ.. డెల్టా పెట్రోల్ వెర్షన్‌పై రూ. 1.26 లక్షలు, ఎక్స్ఎల్6పై రూ. 61 వేలు, జిమ్నీ మాడల్‌పై రూ. 35 వేలు, ఈ–విటారాపై రూ. 95 వేలు, ఫ్రాంక్స్‌పై రూ. 27,100 చొప్పున రాయితీని ఇస్తున్నది.

### ఆర్‌కామ్‌పై సీబీఐ చార్జిషీట్



**న్యూఢిల్లీ :** అనిల్ అంబానీకి చెంది న రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్(ఆర్‌కామ్‌పై) సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రూ. 3,750 కోట్లు మోసం చేసిన కేసులో ఆర్‌కామ్‌తోపాటు ఎల్ఐసీ మాజీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారిపై చార్జిషీట్ దాఖలు చేసినట్టు సీబీఐ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. 2012 లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ జారీచేసిన రూ. 1,500 కోట్ల విలువైన ఎన్‌సీడీలను ఎల్ఐసీ కొనుగోలు చేసిందని సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఎన్‌సీడీల కొనుగోలులో అక్రమాలు జరిగాయని గుర్తించిన సీబీఐ..దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ నలుగురు నిందితులపై ఐపీసీ కింద నేరపూరిత కుట్ర, మోసం, నమ్మకద్రోహం వంటి నేరాలతోపాటు, అవినీతి నిరోధక చట్టం–1988 పరిధిలోకి వచ్చే నేరాలకు సంబంధించి కూడా చార్జిషీట్ దాఖలు చేశారని సీబీఐ వర్గాలు వెల్లడించాయి.

# రుణాలు తీసుకున్నవారికి షాక్..
# పెరగనున్న గృహ, వాహన రుణాలు

**ముంబై :** గృహ, వాహన, వ్యక్తిగత ఇతరత్రా రుణాలు భారం కానున్నాయా? అంటే.. అవుననే అంచనాలే వినిపిస్తున్నాయి. వచ్చే వారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షను జరుపనున్నది. ఈ సందర్భంగా కీలక వడ్డీరేటైన రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) పెంచవచ్చన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి మరి. ఇదే జరిగితే దానికి అనుగుణంగా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను పెంచడం ఖాయం. ఫలితంగా హోమ్, ఆటో, పర్సనల్ తదితర లోన్ల ఈఎంఐలు పెరిగిపోతాయంటున్నారు.

**ద్రవ్యోల్బణంతో తిప్పలు**

పశ్చిమాసియా సంక్షోభం, వర్షాభావ పరిస్థితులు.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ క్రమంలోనే గత నెలకుగాను వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 5.65 శాతంగా నమోదు కావచ్చని, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఇది 6.5 శాతాన్ని దాటే వీలుందని ఎస్బీఐ రిసెర్చ్ తమ తాజా నివేదికలో పేర్కొన్నది. అమెరికా–ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో పెరిగే క్రూడాయిల్ రేట్లు.. భారత్‌పై అనేక రకాలుగా దుష్ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయి. మరోవైపు ఎల్ నినో కారణంగా వర్షాలు లేక వ్యవసాయం అంతంతమాత్రమే అన్నట్టు తయారైంది. ఈసారి ఆహార పంటల దిగుబడులు




చాలావరకు తగ్గిపోవచ్చన్న అంచనాలు గుబులు పుట్టిస్తున్నాయి. ఇప్పటికే కూరగాయల ధరలు ఆకాశన్నంటు తున్నాయి. కిలో రూ. 70–100 పలుకుతున్నాయి. పప్పు దినుసులు, వంట నూనెలు, పండ్లు, మాంసాహారం సంగతి సరేసరి. దీంతో రాబోయే నెలల్లో ఇటు రిటైల్, అటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణ గణాంకాలు విజృంభిస్తాయనే అంటున్నారంతా. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం కట్టడికి ఈసారి ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ రెపోరేటును కనీసం పావు శాతమైనా తప్పక పెంచుతుందన్నదే ఎస్బీఐ రిసెర్చ్ మాట. నిజానికి గత ఏడాది డిసెంబర్ నుంచి రెపోరేటును ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్నది. ప్రస్తుతం అది 5.25 శాతంగా ఉన్న సంగతి విదితమే. ఈ నెల 5–7 తేదీల్లో ఆర్బీఐ ద్రవ్య సమీక్ష జరుగనున్నది. బుధవారం సమీక్ష నిర్ణయాలు వెలువడుతాయి.

**రూపాయి వెలవెల**

కరెన్సీ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ దిగజారుతున్నది. మళ్లీ రూ. 96 మార్కు ఎగువ (96.25)కు చేరింది. రూపీ నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేయడమేగాక, అన్ని రంగాలనూ దెబ్బ తీస్తున్నది. దేశంలో ద్రవ్యోల్బణం విజృంభణకు రూపాయి విలువ పతనం కూడా కారణమేనని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఇక విదేశీ మదుపర్లు తమ పెట్టుబడులను అదేపనిగా ఉపసంహరించుకుంటుండటం కూడా దేశీయ డాలర్ నిల్వలపై ఒత్తిడిని పెంచుతున్నదని గుర్తుచేస్తున్నారు.

ఈ ఒక్క వారంలోనే భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ. 34,970 కోట్ల పెట్టుబడులను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వెనుకకు తీసుకున్నారు. కాగా, ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపు.. గృహ, వాహన తదితర కీలక రంగాల్లో వృద్ధిని అడ్డుకోగలదని, ప్రజల కొనుగోలు శక్తిపైనా ఆ ప్రభావం పడగలదని విశ్లేషకులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమ్మకాలు క్షీణించి, ఉత్పాదకత దెబ్బతినవచ్చని, ఉపాధి అవకాశాలూ సన్నగిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు. మొత్తానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో వడ్డీరేట్లు పెరిగితే.. దేశ జీడీపీ తగ్గిపోయే ప్రమాదం కచ్చితంగా ఉందంటున్నారు. ఈ క్రమంలో రాబోయే ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ ఏం నిర్ణయం? తీసుకుంటుందోనన్న ఉత్కంఠ అంతటా నెలకొన్నదిప్పుడు.

## ప్రకటనల్లో ఏఐ వాడకం... పరిధి దాటితే ప్రమాదం: అస్కి కోడ్ రెడీ...

కృత్రిమ మేధ(ఏఐ)ను అత్యధికంగా ఉపయోగించుకుంటున్న రంగాల్లో ప్రకటనల రంగం ముందుంది. ఏఐ ఆధారంగా తమ ఉత్పత్తుల విశిష్టతలను చాటుకోవడానికి ఆరాట పడుతున్న పలు సంస్థలు బ్రాండ్‌ల వేగానికి కళ్లెం వేయడానికి అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సిఐ) సిద్ధమైంది ఈ తరహా కృత్రిమంగా రూపొందించిన సింథటికల్లీ జనరేటెడ్ కంటెంట్ (ఎస్‌జిసి)ను ప్రకటనల్లో బాధ్యతాయుతంగా లేబులింగ్ చేయాలి అంటూ తగిన మార్గదర్శకాలు'ను తాజాగా విడుదల చేసింది. ప్రకటనల కంటెంట్‌ను రూపొందించడానికి, బ్రాండ్‌లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెరీ ?స (ఏఐ)ను వాడుకోవడం పెరుగుతున్న నేపథ్యంలో, అటువంటి కంటెంట్ వినియోగదారులపై చూపే ప్రభావంపై ఈ మార్గదర్శకాలు రూపొందాయి కృత్రిమ కంటెంట్ ను ఉపయోగించినప్పుడు దాని గురించి ఎలా వెల్లడించాలి? అలాగే ఎలాంటి వినియోగాలను అనుమతించవచ్చనే అంశాలను ఈ మార్గదర్శకాలు వివరిస్తాయి. గత మే నెలలో విడుదల చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై వివిధ వర్గాలతో సంప్రదింపులు జరిపిన



అనంతరం తుది మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం... ప్రకటనల్లో ఏఐ లేబుల్‌ను ఉపయోగించినప్పటికీ, చట్టవిరుద్ధమైన, హక్కులను ఉల్లంఘించే, తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను కలిగి ఉన్న లేదా కోడ్‌ను ఉల్లంఘించే ప్రకటనలు నిషేధించే అవకాశం ఉంటుంది. కల్పిత ఆమోదాలు లేదా ప్రశంసాపత్రాలను ఉపయోగించడం కృత్రిమంగా రూపొందించిన యాడ్స్ ద్వారా ప్రోడక్టు ఫలితాలు లేదా లక్షణాలను తప్పుదారి పట్టించే విధంగా అతిశయోక్తి జోడించడం కస్టమర్లను తప్పుదారి పట్టించే విధంగా ఉనికిలో లేని ప్రదేశాలు లేదా పరిసరాలను వాస్తవమైనవిగా చూపించడం అనధికారిక కాపీరైట్ కంటెంట్‌ను ఉపయోగించడం సంబంధిత వ్యక్తి అనుమతి లేకుండా డీప్‌ఫేక్‌లు లేదా వారి పోలికను ఉపయోగించడం కస్టమర్ల నిర్ణయాలను గణనీయంగా ప్రభావితం చేసే చోట దానిని వెల్లడించకపోవడం కస్టమర్లను తప్పుదారి పట్టించే అవకాశం ఉన్న చోట లేబులింగ్ తప్పనిసరి. అందులో.... కృత్రిమ ఇన్‌ఫ్లుయెన్సర్‌లుఅంబాసిడర్‌ల వినియోగం వ్యక్తిగతీకరించిన సందేశాల కోసం, సమ్మతితో ఒక నిజమైన వ్యక్తి పోలికను లేదా స్వరాన్ని పునఃసృష్టించడం ప్రోడక్టు లేదా సేవపై కస్టమర్ల అవగాహనను ప్రభావితం చేయగల కల్పిత సంఘటనలు లేదా సెట్టింగ్‌ల సృష్టి ప్రస్తుతం ఉనికిలో లేని ప్రోడక్టులకు సంబంధించిన ప్రదర్శన --హెడ్‌ఫోన్‌ల వంటి ఉత్పత్తి ప్రధాన ఫీచర్‌లకు జోడించే సౌండ్ ఎఫెక్ట్‌లు చెల్లింపు లేదా స్పాన్సర్ చేయబడిన ఏఐ ఉత్పత్తిపై తప్పనిసరిగా "స్పాన్సర్డ్ బై ర(బ్రాండ్‌ర)" అని ప్రత్యేకంగా లేబుల్ చేయాలి.

# హాకీ కిరీటం మనదే

## ఫైనల్లో 5-1తో మలేషియాపై విక్టరీ 2028 ఒలింపిక్ బెర్తు కైవసం




**కాకమిగహరా (జపాన్):** పురుషుల హాకీలో అద్భుత ఆటను కొనసాగించిన డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. వరుసగా రెండోసారి ఆసియాడ్ చాంపియన్‌గా నిలిచి ఒలింపిక్ బెర్త్ కూడా అందుకుంది.ఒకే ఎడిషన్ ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు నెగ్గి కొత్త చరిత్ర సృష్టించాయి. శనివారం జరిగిన ఏకపక్ష తుదిపోరులో భారత ఆటగాళ్లు 5–1తో మలేషియాను చిత్తు చేశారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 11, 57వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆట ప్రారంభంలో మలేషియా పోటీ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ భారత్ క్రమంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. జుగ్‌రాజ్ సింగ్ (24వ ని), హార్దిక్ సింగ్ (42వ ని), షీలానంద్ లక్రా (54వ ని) క్రమ తప్పకుండా గోల్స్ చేశారు. మలేసియా తరఫున ఏకైక 14వ నిమిషంలోసిల్వేరియస్ చేశాడు. కాగా, ఆసియా క్రీడల చరిత్రలో పాకిస్థాన్ తర్వాత వరుసగా రెండుసార్లు స్వర్ణం సాధించిన రెండో దేశంగా భారత్ నిలిచింది. అలాగే ఆసియాడ్‌లో రెండు పసిడి పతకాలు అందించిన తొలి కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్ రికార్డుకెక్కాడు. ఓవరాల్‌గా ఆసియాడ్‌లో భారత్‌కు ఇది ఐదో పసిడి పతకం. ఇక, హర్మన్‌ప్రీత్ ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ (12) చేసిన ఆటగాడిగా నిలిచాడు.

## ప్రణవి పసిడి చరిత్ర




యువ గోల్ఫర్, మైసూర్ అమ్మాయి ప్రణవి శరత్ ఉర్స్ భారత్‌కు అనూహ్య పతకం అందించింది. ఆసియా గేమ్స్ గోల్ఫ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన దేశ తొలి మహిళా గోల్ఫర్‌గా చరిత్రకెక్కింది. 23 ఏండ్ల ప్రణవి మహిళల టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌తోనూ మెరిసింది. శనివారం ముగిసిన వ్యక్తిగత విభాగం ఫైనల్లో ఆమె అగ్రస్థానం అందుకుంది. నాలుగు రోజుల ఆట ముగిసేసరికి 15–అండర్ 265 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ అందుకుంది.

2002లో పురుషుల విభాగంలో శివ్ కపూర్ స్వర్ణం నెగ్గిన తర్వాత ఆసియాడ్ వ్యక్తిగత గోల్ఫ్‌లో భారత్ పసిడి పతకం దక్కడం ఇదే తొలిసారి. అనంతరం మహిళల జట్టుకు ప్రణవి రజతం అందించింది. ప్రణవి, అదితి అశోక్, దీక్షా దాగర్‌తో కూడిన భారత్ 546 పాయింట్ల ఓవరాల్ స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఆసియాడ్ చరిత్రలో భారత మహిళల గోల్ఫ్ జట్టుకు ఇది అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం.

## స్పోర్ట్స్

### హోప్ శతకం.. విండీస్ విజయం



**చండీగఢ్:** భారత్ చేతిలో వెస్టిండీస్ జట్టు వైట్‌వాష్ తప్పించుకుంది. షై హోప్ (162 నాటౌట్) భారీ శతకంతో విజృంభించడంతో శనివారం జరిగిన మూడో, చివరి వన్డేలో 5 వికెట్లతో టీమిండియాను ఓడించింది. ఫలితంగా సిరీస్‌ను స్వీప్ చేయలేకపోయిన భారత్ 2–1తో సరిపెట్టుకుంది. హోప్ మెరుపులతో భారత్ ఇచ్చిన 352 పరుగుల లక్ష్యాన్ని విండీస్ 48.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జంగూ (67), కీమో పాల్ (44) రాణించారు.తొలుత భారత్ 50 ఓవర్లలో 351/7 చేసింది.కేఎల్ రాహుల్ (129 నాటౌట్) సెంచరీ కొట్టగా..రోహిత్ శర్మ (92), రుతురాజ్ (57) కూడా సత్తా చాటారు. హోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో తొలి పోరు మంగళవారం లక్నోలో జరుగుతుంది.

### కుంకుమ్ కేక

**రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం**

**ఒలింపిక్ బెర్తు సొంతం**



**నగోయా:** ఆర్చరీ పోటీల ఆఖరి రోజూ భారత్ పసిడి మోత మోగించింది. 17 ఏండ్ల యువ సంచలనం కుంకుమ్ మొహెుద్ ఆసియాడ్ చరిత్రలో మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన భారత తొలి ఆర్చర్‌గా రికార్డు నెలకొల్పింది. ఉత్కంఠగా సాగి షూటాఫ్‌కు దారితీసిన ఫైనల్లో ఈ మహారాష్ట్ర టీనేజర్ 6–5తో దక్షిణ కొరియా టాప్ ఆర్చర్ ఓహ్ యెజిన్‌పై అద్భుత విజయం సాధించి 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ బెర్తు కూడా దక్కించుకుంది. స్వర్ణ పతక పోరుకు చేరే క్రమంలో కుంకుమ్ వరల్డ్ బెస్ట్ ఆర్చర్లను మట్టికరిపించింది. క్వార్టర్ ఫైనల్లో 6–4తో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ కంగ్ చేయాంగ్ (దక్షిణ కొరియా)ను, సెమీఫైనల్లో 6–2తో మాజీ ప్రపంచ నంబర్ వన్ జు యింగ్ యీ (చైనా)ను చిత్తు చేసింది. ఈ ఆసియాడ్‌లో కుంకుమ్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. మహిళల టీమ్ ఈవెంట్‌లో గోల్డ్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రజతం గెలిచింది. మరో పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత ఆటగాడు నీరజ్ చౌహాన్ కాంస్యం గెలిచాడు. కాంస్య పతక పోరులో 6–4తో ఏపీ కుర్రాడు, టాప్ సీడ్ బొమ్మదేవర ధీరజ్‌కు షాకిచ్చాడు. ఆసియాడ్ ఆర్చరీని భారత్ 5 స్వర్ణాలు సహా 9 పతకాలతో అగ్రస్థానంతో ముగించింది.

# శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' టైటిల్ సాంగ్ విన్నారా..?




శ్రీ విష్ణు హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ సినిమాకు జానకీరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీ అక్టోబరు 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రాన్ని స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ అండ్ కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి పలు పాటలను విడుదల చేశారు. తాజాగా టైటిల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. విజయ్ బుల్గానిన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. కాగా ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## రెండు వారాల గ్యాప్‌లో సాయిపల్లవి రెండు పాన్ ఇండియా సినిమాలు.. హీరోయిన్‌కు ప్లస్సా? నిర్మాతలకు రిస్కా?

ఒక సినిమా కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్న సమయంలోనే అదే హీరో లేదా హీరోయిన్ నటించిన మరో సినిమా థియేటర్లలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? సాధారణంగా ఒకే నటుడి సినిమాలు తక్కువ గ్యాప్‌లో విడుదలైతే బాక్సాఫీస్ పరంగా పోటీ నెలకొనే అవకాశం ఉంటుంది. అయితే స్టార్ హీరోయిన్ సాయిపల్లవి విషయంలో ఇప్పుడు ఇదే పరిస్థితి కాస్త ఆసక్తికరంగా మారింది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు కేవలం రెండు వారాల వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. సాయిపల్లవికి ఇది నటిగా మంచి అవకాశంగా కనిపిస్తున్నప్పటికీ, రెండు సినిమాల నిర్మాతలకు మాత్రం థియేటర్ల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యష్ రావణుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నవంబర్ 6న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సాయిపల్లవి సీత పాత్రలో కనిపించనుండటంతో ఆమె పాత్రపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'రామాయణ: పార్ట్ 1' విడుదలైన సరిగ్గా రెండు వారాల తర్వాత సాయిపల్లవి నటించిన మరో భారీ చిత్రం 'ఓం: చాప్టర్ 1 -- ఉదిరం' థియేటర్లలోకి రానుంది. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మమ్ముట్టి, శ్రీలీల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాయిపల్లవి కూడా కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఆమె పాత్రలో యాక్షన్, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉంటుందని ప్రచారం జరుగుతోంది. రెండు సినిమాల మధ్య కేవలం 14 రోజుల గ్యాప్ ఉండటంతో థియేటర్ల కేటాయింపు విషయంలో కొంత ప్రభావం పడే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా 'రామాయణ: పార్ట్ 1'కు భారీ స్పందన వచ్చి ఎక్కువ కాలం థియేటర్లలో కొనసాగితే, రెండు వారాల తర్వాత విడుదలయ్యే 'ఓం: చాప్టర్ 1 -- ఉదిరం'కు థియేటర్లు సర్దుబాటు చేయడం కొంత సవాలుగా మారవచ్చు.. అయితే ఈ రెండు సినిమాలు సాయిపల్లవికి ఒక విషయంలో ప్రత్యేకమైన అవకాశాన్ని ఇవ్వనున్నాయి.





# 'జైలర్ 2' కోసం తప్పుకున్న ధనుశ్.. 'ఓం చాప్టర్ 1' కొత్త విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుశ్, లెజెండరీ నటుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలలో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం చాప్టర్ 1'. ఈ సినిమా విడుదల తేదీని తాజాగా ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాను నవంబర్ 20, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఈ చిత్రానికి రాజ్‌కుమార్ పెరిసామి దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ సినిమా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'జైలర్ 2' అక్టోబర్ 15న విడుదలవుతుండటంతో, రజినీకాంత్ పై ఉన్న అపారమైన గౌరవంతో ధనుశ్ ఈ సినిమా విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్లు గతంలోనే ప్రకటించారు. రూ. 600 కోట్లకు పైగా వసూళు సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2'తో బాక్సాఫీస్ వద్ద పెద్ద ఎత్తున క్లాష్ ఏర్పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. రజినీకాంత్ సినిమాతో పాటు, దీపావళి బరిలో నిలవాలని భావించిన హిందీ చిత్రం 'రామాయణ పార్ట్ వన్' మరియు సూర్య నటిస్తున్న 'సీన్' సినిమాలతో కూడా ఎలాంటి పోటీ లేకుండా ఉండేందుకే ఈ నవంబర్ తేదీని లాక్ చేసినట్లు వెల్లడించారు. పరిశ్రమలో పెద్ద సినిమాలు ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించుకోవాలని, పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లాలని ధనుశ్ అభిప్రాయపడ్డారు. రాజ్‌కుమార్ పెరిసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సాయి పల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఎజిల్ అరసు కె. సినిమాటోగ్రఫీ, ఆర్. కలైవనన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రద్ధా అగర్వాల్, ధనుశ్, అజ్మత్ జగ్మగ్ సంయుక్తంగా వండర్ బార్ ఫిల్మ్స్, ఆర్ టేక్ స్టూడియోస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఆ నీచులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను: ఎన్టీఆర్ వార్నింగ్



గత కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో 'చుట్టమల్లే'(దేవర సినిమా) పాట తెగ వైరల్ అవుతుంది. ఏఐ ద్వారా అత్యంత నీచంగా ఎడిట్ చేసిన ఈ వీడియోని కొంతమంది సోషల్ మీడియాలో షేర్ చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అలాంటివారిపై హీరో ఎన్టీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏఐ ద్వారా ఎడిట్ చేసిన ఆ వీడియోని షేర్ చేసిన వారిపై లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించాడు. ఒక ఆడపిల్లను అత్యంత అవమానకరంగా చూపేందుకు ఏఐని ఉపయోగించడం సిగ్గు చేటు అని.. ఎట్టిపరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టబోనని హెచ్చరించాడు. ఈ మేరకు ఎక్స్‌లో సుధీర్ఘమైన పోస్ట్ పెట్టాడు.

'మహిళలను తల్లులుగా, దేవతలుగా గౌరవించే దేశంలో.. 'మాతృదేవోభవ' అనేది కేవలం ఒక మాట మాత్రమే కాదు, మన సంస్కృతిలో భాగం. అలాంటి సమాజంలో కొందరు ఇంత దిగజారి.. ఒక మహిళను అత్యంత అవమానకరంగా చూపించేందుకు ఏఐ (ఛూ×) సాంకేతికతను దుర్వినియోగం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఇలాంటి దారుణమైన మార్ఫింగ్ వీడియోను రూపొందించేందుకు ఏఐని ఉపయోగించడం సిగ్గుచేటు. 'చుట్టమల్లే' వీడియోను మార్ఫింగ్ చేసి, అసభ్యకరంగా రూపొందించిన ఆ నీచులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను. ఈ వీడియోను రూపొందించిన వారితో పాటు దాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కూడా అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను ఎవరూ చూడొద్దు.. షేర్ చేయొద్దు.. ఎంగేజ్ అవ్వొద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు బాధితురాలు మరొకరు కావచ్చు.. రేపు అది మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఏఐ సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రం కూడా కఠినంగా వ్యవహరించాలని, పటిష్ఠమైన నిబంధనలు తీసుకురావాలని కోరుతున్నాను' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశాడు.

## అల్లు అర్జున్ 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేదా .. క్లారిటీ ఇచ్చిన హీరోయిన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం. 'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967